# Diagnostic Field Visit to Cotton

SAKVK Gaddipally conducted Diagnostic field visit to cotton field at Singareddy palem village in Penpahad mandal of Suryapet district on 23/07/2022. Senior scientist and Head I/C, B. Lavakumar and scientists, D Naresh, A Kiran and D Adarsh inspected and gave suggestions to the cotton farmers and the precautionary measures to be taken in the cotton crop due to the current heavy rains & suggested to spray herbicides and fungicides to prevent from diseases and pest infestation due to heavy rains. Recommended to spray 19:19:19 or multi K to improve the crop growth. During this visit farmers Khammampati Mahesh, Tammaboyina Ravinder, Tammaboyina Madhavarao, Namas Janardhan, Cheruvu Venkateswarlu and 10 RAWEP students from Loyola college were participated.





**Press Clippings**



సూర్యాపేట టైమ్స్

WWW.SURYAPETTIMES.COM దిన పత్రిక

పాల్గొన్నారు.

## ప్రత్తి పంటపై అవగాహన

**పెన్‌పహాడ్, జూలై 23, సూర్యాపేట టైమ్స్:** మండల పరిధిలో గల సింగారెడ్డి పాలెం గ్రామ పరిధిలో రైతులు సాగు చేస్తున్న ప్రత్తి పంటను శనివారం నాడు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమర్ శాస్త్రవేత్తలు డి.నరేశ్, ఏ.కిరణ్, డి.ఆదర్శ్ పత్తి క్షేత్రాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన రైతులు తక్షణమే పంట పొలాల్లో నుండి నిల్వ ఉన్న నీటిని బయటకు తీసి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఖమ్మంపాటి మహేష్, తమ్మబోయిన రవీందర్, తమ్మబోయిన మాధవరావు, పేర్ల జనార్ధన్, చెరువు వెంకటేశ్వర్లు రావే విద్యార్థులు అభిలాష్, వివేక్ రెడ్డి, వెంకటేష్, హర్షిత్, సాయి వివేక్, పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తల బృందం

# పత్తి పంటలో మెళకువలు తీసుకోవాలి

పెన్‌పహాడ్, జూలై 23, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ప్రత్తి పంటను శనివారం కేవీకే సీనియర్ శాస్త్రవేత్త బి లవకుమార్ మరియు శాస్త్రవేత్తలు డి నరేశ్, ఏ కిరణ్, డి ఆదర్శ పత్తి క్షేత్రాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అధిక వ ర్షాల వలన రైతులు తక్షణమే పంట పొలాల్లో నుండి నిల్వ ఉన్న నీటిని బయటకు తీసి వేయాల న్నారు. వర్షాలు తగ్గిన తర్వాత పత్తి పంట ఎండిపోవడం గమనించి నట్లైతే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు మొక్కలు అడుగుభాగం తడిచే టట్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రత్తి పంట త్వరగా కోలుకోవటానికి నీటిలో కరిగే ఎరువులు అయిన (19:19:19) లేదా మల్టీ-కే (13:00:45) లేదా యూరియా 10 గ్రా. లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటలపై పిచికారి చేసుకోవాలన్నారు. భూమిలో తగిన తేమ ఉన్న సమయంలో గుంటుక/గొర్రుతో అంతర కృషి చేసి కలుపు నివారించుకోవాలని మరియు విత్తిన 25 నుంచి 30 రోజులలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పుకు కలుపు మొక్కలను నివారించడానికి ఫైరిథాయోబాక్ సోడియం 1.25 మి.లీ. (??) క్విజలోపాప్ ఇథైల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా నివారించుకోవచ్చునని తెలియజేసారు. ప్రత్తి పంటను ఆశించే వివిధ చీడపీడల నుండి కాపాడుకోవటానికి కార్బండిజమ్ 1 గ్రా. (లేదా) జీ ప్రోపికొనజోల్

1 మి.లీ మరియు వేప నూనె (1500 పి.పి.యమ్) జీ 5 మి.లీ. (లేదా) ఫిప్రోనిల్ జీ 2 మి.లీ (లేదా) ఎసిఫేట్

జీ 1.5 గా. లీటరు నీటికి కలిపి పంటలపై పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఖమ్మంపాటి మహేష్, తమ్మబోయిన రవీందర్, తమ్మ బోయిన మాధవరావు, పేర్ల జనార్దన్, చెరువు వెంకటేశ్వర్లు రావే విద్యార్థులు అభి లాష్, వివేక్ రెడ్డి, వెంకటేష్, హర్షిత్, సాయి వివేక్, ఆంద్రూలీ పాల్గొన్నారు.

Sun, 24 July 2022
https://epaper.vaartha.com/c/69361927